Wanted Electrical Engineers Qualified By ITI, Diploma or B.Tech Electrical Engineering Exp:0-10 Years, Place of Work East+ West Godavari Dist. Attractive Salary. Contact: 79950 50571 or Send Resume to gvsprojects.hrvij@gmail.com.

House Keeping Manager wanted to work in Hospital. Kakinada, Contact Cell: 70755 52865.

Wanted Mobile/ QR Code Users Data Collectors. Sal: 9K to 15K. No Calls. Only Whatsapp Your Name & Location to ✆ 73824 00366.

CASMOLIFE UNIVERSAL PVT. LTD
PROMISE OF GOOD HEALTH & WEALTH AND HAPPINESS
JOB OPPORTUNITY
Qly : INTER & DEGREE
Salary : 10,000 to 20,000
7 Days Free Training
Address: BIG - MART, AV Apparao Road, RJY.
9849581565, 9030703399

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రోసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ॥ 23 సం॥లోపు M/F కావలెను. జీతం: 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

హైదరాబాద్, ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆయాలు, పురుషులు/ స్త్రీలు కావలెను. భోజన వసతి కలదు. ఫోన్: 9912389555, 9949316903.

హైదరాబాద్‌లో ఇంటి, వంటపని చేయుటకు 2-5 సం॥ ల అనుభవం &వ.25-40 సం॥ లోపు, ఏ బాదరాబందీలేని వంటమనిషి కావలెను. జీతం + వసతి + భో॥ ఫ్రీ. Ph: 94917 98712.

స్టార్ హెల్త్ & అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
ఇండియాలో మొట్టమొదటి స్టాండ్ అలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ
అడ్వైజర్స్ నియామకం
కనీస వయసు: 18 సం॥లు & ఆపైన
విద్యార్హత: 10వ తరగతి & ఆపైన
- మీకు మీరే బాస్ - జీవిత కాలం మరియు వారసత్వ కమీషన్
- మీ పనివేళలు మీ చేతిలోనే - విదేశీయానం
- మీ సంపాదన మీ చేతుల్లోనే - సొసైటీలో గుర్తింపు

పార్ట్ టైం లేదా ఫుల్ టైం
గ్రాడ్యుయేట్లకు, వ్యాపారస్తులకు, టాక్స్‌కన్సల్టెన్స్‌కు, గృహిణులకు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు, ప్రైవేట్ ఉద్యోగులకు, పోస్టల్, చిట్‌ఫండ్ ఏజెంట్స్‌కు, టీచర్స్‌కు, ఆర్‌ఎంపీ డాక్టర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, నిరుద్యోగులకు మరియు చదువుకుంటున్న యువతీయువకులకు అద్భుత అవకాశం.
8096444488

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

రాజమండ్రిలో ప్రముఖ సర్జికల్ షాపునందు పనిచేయుటకు (పురుషులు) సేల్స్‌లో 2 సం॥లు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul: ఏదైనా డిగ్రీ, జీతం: 15k to 20k. ✆ 92466 42899.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవ చేయుటకు, ఇంటి/ వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

RJY, ఇన్నీసుపేట, విష్ణు గ్రాండ్ లాడ్జి నందు పనిచేయుటకు మేనేజర్స్ (12 వేలు), రూమ్ బోయ్స్ (10 వేలు) కావలెను. 12 గం॥ డ్యూటీ. హిందీ, ఇంగ్లీషు తెలిసిన రిటైర్ అయిన వారికి ప్రాధాన్యత. సం: 63018 88843.

RJY, KKDలలో ప్రముఖ టాయ్స్ షోరూం నందు టాయ్స్ రిపేరు చేయుటకు ITI ఎలక్ట్రానిక్స్ గల టెక్నిషియన్స్ కావలెను. (పార్ట్/ ఫుల్ టైం). Cont: ✆ 91820 02048.

KKD, RJY ప్రముఖ టాయ్స్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్‌బాయ్స్, క్యాషియర్స్, మేనేజర్స్ (F) కావలెను. ✆ 70751 84555.

హైదరాబాద్‌లో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మెకానికల్ ఇంజినీర్స్, పాలిటెక్నిక్, ITI చేసిన అభ్యర్థులు కావలెను. వసతి సదుపాయం కలదు. ✆ 94913 04689.

భువనగిరి ప్రాంతంలో Farm House లో పని చేయుటకు మరియు వ్యవసాయ పనులు, పశువుల పనులు చేయుటకు ముగ్గురు దంపతులు కావలెను. నూతనంగా నిర్మించిన Labour గదులు కలవు. సంప్రదించండి P. మోహన్‌రెడ్డి. Ph: 8008677330.

Wanted Restaurant Staff, సర్వీస్ స్టాఫ్-5, Captains-2, Kitchen Staff కావలెను. Kakinada, Contact Cell: 91362 66666.

WANTED
Need full time Accountant (Age below 35 yrs)
Tally Experience
Spoken English
Salary: 15K to 22 K PM
THE BODHI SCHOOL
Lalitha Nagar, RJY
87122 88551

రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్, పొన్నాడలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. 1) ఆఫీస్ అసిస్టెంట్ (స్టోర్స్): కంప్యూటర్ పరిజ్ఞానం ఉండి MS Office, ERP/TCS ION సాఫ్ట్‌వేర్ వచ్చి ఉండవలెను. 2) ట్రాన్స్‌పోర్ట్ ఇంఛార్జ్. 3) సూపర్‌వైజర్. ఆసక్తి కలిగినవారు మీ బయోడేటాను వాట్సాప్/ మెయిల్ Ph: 89888 49994/ email: ganeshu303@gmail.com చేయగలరు, (ఫోన్ కాల్ చేయకండి).

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

తూ.గో. జిల్లా నిడదవోలు శంకరాపురంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగుల సేవ చేయడానికి హెల్పర్ జీతం: రూ. 12,000/-. వంట సహాయకులు జీతం: రూ. 12,000/- కావలెను. ఉచిత భోజన, వసతి కలదు. సంప్ర|| ✆ 94933 08199, 94409 42148.

ప్రముఖ సంస్థకు Rjy బ్రాంచ్‌లో Age 40 సం॥లు పైబడి వర్క్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్స్ (Rtd) కావలెను. గృహిణులు కూడా అర్హులు, (డిగ్రీ), (Rtd Emplysకి ప్రత్యేక ప్యాకేజీ కలదు). ✆ 98486 73474.

రాజమండ్రిలో ప్రముఖ యాడ్ ఏజన్సీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25 సం॥లలోపు వారు కావలెను. సంప్ర॥ ✆ 94914 24433.

WANTED
శ్రీరామ్ చిట్స్ మరియు ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు
Executive Trainees కావలెను
(Future Branch Managers)
Qualification: MBA/ B.Tech.,
Age: Below 30 Years
Salary + Etc.:
Rs.20,000/- + Incentives
Future:
After 3 to 6 Months Training become Branch Manager.
If you are Interested come along with Certificates to Below Address.
ఇంటర్వ్యూ తేది:
22-10-2024 మంగళవారం
10 AM to 2 PM
SHRIRAM CHITS PVT. LTD.
D.No.: 6-12-5/1, 2nd Floor, Opp: Kotipalli Bus Stand
Inniespeta, Rajahmundry, E.G.Dt.

నిడదవోలులో ప్రముఖ యాడ్ ఏజన్సీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25 సం.లలోపు యువకులు కావలెను. సంప్ర॥ ✆ 94914 24433.

Fresh Choice కంపెనీ విస్తరణలో భాగంగా ప్రతి పెద్ద పట్టణములో TSI / Van Salesman అపాయింట్ చెయ్యతలచేరు. Electrical Auto Driving వచ్చిన వారికి ప్రాధాన్యత కలదు. సంప్ర : 7738351695.

హోమ్ నర్సింగ్ కొరకు నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కేర్‌టేకర్స్ కావలెను. జీతం 15-25 వేలు, భోజనం + వసతి కల్పించబడును. వైజాగ్. ఫోన్ : 7386029595

హైదరాబాద్ కొంపల్లి సమీపంలో ఇంట్లోనే ఉండి వంటచేయుటకు అనుభవం కల 40 సం||లోపు స్త్రీ కావలెను. 20 వేలు జీతం+ భోజనం. 88016 38044, 99088 20474.

టీచర్స్ కావలెను. LKG to 10th English Medium. గౌతమ్ హైస్కూల్, తూరంగి, కాకినాడ-16. ✆ 89777 88815, 98664 40878.

రాజమండ్రి మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు మెడికల్ రిప్స్ M/F కావలెను మరియు కంప్యూటర్ అనుభవంగల స్టాఫ్ కావలెను. మంచి జీతభత్యములు ఇవ్వబడును. ✆ 94949 15678, 96666 65352.

ఇంటి వద్ద ఉండి పెద్దవారికి సేవ మరియు ఇంటిపని/ వంటపని చేయుటకు వెంటనే స్త్రీలు/ పురుషులు కావలెను, భోజన వసతి కల్పించబడును. సెల్: 9014264844.

వాచ్‌మెన్ ఫ్యామిలీ & వంట మనుషులు (ఆడ) హాస్టల్‌లో ఉండి పనిచేయుటకు వెంటనే కావలెను. వసతి సదుపాయం కలదు. సంప్ర|| జయశ్రీ గార్డెన్స్, ఎ.వి.ఎ.రోడ్, రాజమండ్రి. సెల్: 94941 58858.

WANTED
Wanted Teaching faculty with Diploma or B.Tech. qualification in Mechanical and Electrical Engineering.
LAKSHMI Pvt. ITI
P.GANNAVARAM
Ph:93479 56999
laxmi.iti@gmail.com

రాజమండ్రిలో ప్రముఖ టెలికమ్ కంపెనీ నందు పనిచేయుటకు డేటా ఆపరేటర్స్ (Males) కావలెను. సంప్ర|| ✆ 99495 51170.

రాజమండ్రిలో ప్రముఖ లోన్స్ (DSA) కన్సల్టెన్సీ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కమీషన్ ఏజెంట్స్ కావలెను. ✆ 99493 73676.

అమలాపురం ఆఫీస్ నందు పనిచేయుటకు MS-Officeలో అనుభవం కల్గి Degree or Diplomo చదివిన పురుష అభ్యర్థులు కావలెను. Cell: 99669 97010, 96523 25941.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.

AA కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు. రాష్ట్రం & ఇతర ప్రదేశాలలో, M/F, Age 20+, స్కిల్ / Un Skill. Call: 8019520131, WhatsApp: 9492250607.

MORE CLASSIFIEDS ON PAGE No. 16

సన్నీ దేవోల్.. జాట్


సన్నీ దేవోల్

బాలీవుడ్ స్టార్ సన్నీ దేవోల్ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రణదీప్ హుడా, సయామీ ఖేర్, రెజీనా తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి 'జాట్' అనే పేరును ఖరారు చేశారు. శనివారం సన్నీ దేవోల్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో సన్నీ పెద్ద ఫ్యాన్‌ను చేత్తో పట్టుకుని యాక్షన్ కోణంలో ఆసక్తికరంగా కనిపించారు. ఈ సినిమాని లార్జర్ దేన్ లైఫ్ యాక్షన్ డ్రామాగా భారీ హంగులతో ముస్తాబు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. దీని చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: రిషి పంజాబీ.



మున్నాభాయ్ 3 సన్నాహాలు

మరిన్ని విశేషాలు https://epaper.eenadu.net లో

ఈనాడు సినిమా


కృతిశెట్టి


కీర్తి సురేశ్

కథానాయకుల నుంచి కొత్త కబురు వినిపించిందంటే చాలు.. ఆ తర్వాత సినీప్రియుల్లో మెదిలే తొలి ప్రశ్న 'మా హీరోతో జోడీ కట్టే సొగసరి ఎవరన్నదే. దీనికి చిత్ర బృందాల నుంచి స్పష్టత వచ్చే లోపే బోలెడన్ని పేర్లు ప్రచారంలోకి వచ్చి ప్రేక్షకుల్ని ఊరించే ప్రయత్నం చేస్తుంటాయి. ప్రస్తుతం ఇలాగే కొందరు హీరోల కొత్త చిత్రాలకు సంబంధించి పలువురు నాయికల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అయితే ప్రచారంలోకి వచ్చిన జంటలన్నీ తెరపై మురిపించాలని నియమం లేదు.

ప్రచార ఊరింపేనా.. జంటగా మురిపించేనా!



రుక్మిణి | శ్రద్ధా కపూర్

కథానాయకుడు ఎన్టీఆర్ వరుస విజయాలతో జోరు మీదున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో 'వార్ 2'తో పాటు ప్రశాంత్‌నీల్ సినిమా ఒకటుంది. ఇప్పటికే లాంఛనంగా మొదలైన ఈ 'ఎన్టీఆర్‌నీల్' (వర్కింగ్ టైటిల్) చిత్రం వచ్చే నెల నుంచి రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. దీనికోసం తారక్ కసరత్తులు మొదలు పెట్టనున్నారు. అయితే ఇప్పటికీ చిత్ర బృందం ఇందులో కథానాయిక ఎవరన్నది స్పష్టత ఇవ్వలేదు. ఈ ప్రాజెక్ట్ కోసం మొదట్లో రష్మిక పేరు వినిపించినప్పటికీ ఇప్పుడు రుక్మిణీ వసంత్‌ను పరిశీలనలో ఉంచినట్లు వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. 'దసరా' విజయం తర్వాత వీళ్ల కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. పాన్ ఇండియా స్థాయిలో ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్‌ను సంప్రదించినట్లు తెలిసింది. యువ హీరో విష్వక్ సేన్ ప్రస్తుతం చేతి నిండా చిత్రాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇప్పుడాయన చేయనున్న కొత్త సినిమాల్లో 'జాతిరత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ చిత్రమొకటి ఉంది. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ త్వరలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడిందులో నాయికగా కృతిశెట్టిని సంప్రదించినట్లు సమాచారం. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని.. కృతి సానుకూలంగా స్పందించిందని తెలిసింది.

కాంబో కుదిరిందా?

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న కొత్త చిత్ర మేదన్నది ఇంకా తేలలేదు. అయితే త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. 'అర్జున్ సురవరం'తో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన టి.ఎన్. సంతోశ్.. ఇప్పుడు వెంకీతో ఓ సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. కథానాయిక కీర్తి సురేశ్ ఇందులో కీలక పాత్ర పోషించనున్నట్లు వార్తలు ఊపందుకున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను నితిన్ సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ఠ్ మూవీస్ నిర్మించే అవకాశమున్నట్లు ప్రచారం సాగుతోంది.

బజరంగ్‌బలితో బాజీరావ్ సింగమ్


రణ్‌వీర్ సింగ్

ఇతిహాసాల్లో గొప్పగా భావించే రామాయణానికి హీరోల యాక్షన్ తోడైతే ఎలా ఉంటుందో చూపించడానికి వస్తోంది 'సింగమ్ అగైన్'. బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్న చిత్రమిది. రణ్‌వీర్ సింగ్, టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్, కరీనా కపూర్, దీపికా పదుకొణె కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'సింగం' ఫ్రాంఛైజీలో రూపొందుతున్న ఈ చిత్రంలో మరోసారి బాజీరావ్ సింగమ్‌గా సందడి చేయనున్నారు అజయ్. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచాయి. తాజాగా ఇందులోని మొదటి పాటను విడుదల చేసింది చిత్రబృందం. 'జై బజరంగబలి..' అంటూ సాగుతున్న ఈ గీతంలో రాముడిలా అజయ్, హనుమాన్‌లా రణ్‌వీర్ పాత్రల్ని వారి మధ్య ఉన్న అనుబంధాన్ని చూపించారు. హనుమాన్ చాలీసా నుంచి ప్రేరణ పొందిన ఈ ట్రాక్‌ను తమన్ కంపోజ్ చేశారు.


అజయ్

ప్రతినాయకుడిగా.. సహాయనటుడిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటుడు అజయ్. ఇప్పుడాయన ముఖ్య పాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాని సాహిత్ మోత్కూరి తెరకెక్కించారు. ఇది ఈ నెల 25న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు అజయ్.

టిట్ల తర్వాత పటేల్ పాత్రతో ఆ మ్యాజిక్

★ "ఇది భిన్న కోణాలున్న కథ. పూర్తిగా 1980ల నాటి తెలంగాణ నేపథ్యంలో సాగుతుంది. ఓ చిన్న పాప చదువు కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా ఉంటుంది. అలాగే మూఢనమ్మకాలు.. వాటిని అడ్డుపెట్టుకుని బతికే మనుషులు.. మొండితనం.. గ్రామదేవతలు.. ఇలా చాలా కోణాల్ని ఈ కథలో స్పృశించారు దర్శకుడు సాహిత్.

★ "ఈ చిత్ర విషయంలో నాకు సవాల్‌గా అనిపించింది ఈ కథలోని సంస్కృతిని సహజంగా తెరపైకి తీసుకురావడమే. దీంట్లో నేను పటేల్‌గా ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపిస్తా. కొన్ని సీన్స్‌లో వీరత్వంలో కనిపిస్తా. తెలంగాణలో సింగం (దేవుడు పూనడం) అని ఉంటుంది. అది వచ్చినప్పుడు ఆ వ్యక్తులు మాట్లాడే విధానం చాలా భిన్నంగా ఉంటుంది. ఈ పాత్ర చేసేటప్పుడు దాని మీద కొంత హోంవర్క్ చేశా. నేను చేసిన సినిమాల్లో 'విక్రమార్కుడు'లోని టిట్ల పాత్ర నాకెంతో పేరు తెచ్చి పెట్టింది. ఆ తర్వాత అలాంటి పాత్రలు కొన్ని ప్రయత్నించినా ఆ మ్యాజిక్ మళ్లీ కుదరలేదు. కానీ, ఈ సినిమా ఆ లోటు తీరుస్తుందనిపిస్తోంది. నటుడిగా నాకెంతో ఆనందాన్నిచ్చిన పాత్రిది".

★ "ఈ చిత్రసీమలో 25 ఏళ్లుగా నటుడిగా ఉండగలగడం మామూలు విషయం కాదు. ఇప్పట్టి వరకు ఇక్కడ నిలకడగా కొనసాగడమే నా వరకు పెద్ద గిఫ్ట్. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా 250 సినిమాలు చేసే పరిస్థితి ఇప్పుడు లేదు. ఈ ఏడాది నాకు 'దేవర', 'మత్తువదలరా 2' లాంటి రెండు పెద్ద విజయాలు దక్కాయి. ఇటీవలే నేను 'సింగం అగైన్' చేశాను. 'పుష్ప 2', 'గరుడన్' తెలుగు రీమేక్ తదితర చిత్రాలు చేస్తున్నా".

బతుకే నటన

శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో రిషికేశ్వర్ యోగి తెరకెక్కించిన చిత్రం 'నరుడి బ్రతుకు నటన'. టీజీ విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, సింధు రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 25న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుకను నిర్వహించారు. హీరో సుధీర్‌బాబు, దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తదితరులు అతిథులుగా హాజరయ్యారు. "ఈ సినిమాని అందరూ చూసి, ఆశీర్వదించాలని కోరుతున్నా" అన్నారు దర్శకుడు రిషికేశ్వర్.


సింధు, సుధీర్‌బాబు, విశ్వప్రసాద్, రిషికేశ్వర్, శివ

సైన్స్‌కు అతీంద్రియ శక్తులు కలిస్తే.. శంబాల


ఆది సాయికుమార్

ఆది సాయికుమార్ తన రాబోయే సినిమా కోసం సైంటిస్ట్ అవతారమెత్తారు. తాజాగా ఆయన ప్రధాన పాత్రలో 'శంబాల' అనే చిత్రంలో నటిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో యుగంధర్ ముని దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆనంది కథానాయిక. శనివారం ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "అతీంద్రియ శక్తులకు సైన్స్ కలిస్తే.. ఆ నిజం కల్పితాల కంటే భయంకరంగా ఉంటుంది" అని వ్యాఖ్యల్ని జోడించింది. దీన్ని షైనింగ్ పిక్చర్స్ పతాకంపై రాజశేఖర్, మహిధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఓ యువకుడి జీవితం స్ఫూర్తితో!


అనన్య, రాకేశ్

రాకింగ్ రాకేశ్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వయంగా నిర్మించిన చిత్రం 'కేశవ చంద్ర రమావత్' (కేసీఆర్). గరుడవేగ అంజి తెరకెక్కించారు. అనన్య కృష్ణన్ కథానాయిక. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. నటి అనసూయ, దర్శకుడు సాయి రాజేశ్ అతిథులుగా హాజరయ్యారు. హీరో రాకింగ్ రాకేశ్ మాట్లాడుతూ.. "బంజారా వర్గానికి చెందిన ఓ యువకుడి నిజ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ సినిమాని తెరకెక్కించాం" అన్నారు దర్శకుడు అంజి.

నయన మనోహరం.. శ్రీవారి దర్శనం



వాడపల్లి (ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం ఏడు శనివారాల నోము ఆచరించే అశేష భక్తజనంతో కిటకిటలాడింది. గోదావరి చెంత పుణ్యస్నానాల అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఆరుబయట విమాన వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. భక్తులు స్వామి నామస్మరణతో ఏడు ప్రదక్షిణలు చేశారు. సుమారు 45 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 14 వేల మంది అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ రుసుముల ద్వారా దేవస్థానానికి రూ.25 లక్షల ఆదాయం వచ్చింది. డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

న్యాయం చేయాలంటూ 'కార్తికేయ' బాధితుల వేడుకోలు


కార్యాలయం బయట బాధితుల పడిగాపులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: తమకు న్యాయం చేయాలంటూ ది కార్తికేయ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో డిపాజిట్‌దారులు సహకార శాఖ ఓఎస్‌డీ మురళీకుమార్‌కు విన్నవించుకున్నారు. కాకినాడలోని ది కార్తికేయ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో సుమారు రూ.22 కోట్లు డిపాజిట్లుగా సేకరించి, రెండేళ్ల క్రితం బోర్డు తిప్పేశారు. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. అందులో భాగంగా డీసీసీబీ కార్యాలయంలో సహకార శాఖ ఓఎస్‌డీ మురళీకుమార్ శనివారం డిపాజిట్ వివరాలపై విచారణ చేపట్టారు. సుమారు 70 మంది నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు. సంబంధిత పత్రాలు పరిశీలించారు. సొసైటీ ప్రస్తుత అధ్యక్షుడు మహ్మద్ నిస్సార్ హుస్సేన్ మాట్లాడుతూ సొసైటీలో దాదాపు రూ.22 కోట్ల అవినీతి జరిగిందన్నారు. సివిల్, క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, విచారణ జరుగుతోందన్నారు. 3,503 మంది డిపాజిట్‌దారులు ఉన్నారని, న్యాయం చేయాలని కోరారు. గతంలో పనిచేసిన ఛైర్మన్, మేనేజర్ల ఆస్తులను అటాచ్ చేయగా, వాటిపై సుమారు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్లు రావచ్చని అంచనా వేశామన్నారు. విచారణ పేరుతో పిలుస్తున్నారే తప్ప, తమకు సొమ్ము ఎప్పుడు ఇస్తారో అధికారులు చెప్పట్లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్టీసీలో కారుణ్య నియామకాలు


ధ్రువపత్రాల పరిశీలనకు ట్రైనింగ్ కళాశాల వద్ద అభ్యర్థులు

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీలో కారుణ్య నియామకాల ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా శనివారం ఉమ్మడి జిల్లా పరిధిలోని మొత్తం 30 మంది అభ్యర్థులకు రాజమహేంద్రవరం ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాల వద్ద సర్టిఫికెట్ల పరిశీలన జరిగింది. విజయనగరం జోనల్ కార్యాలయం నుంచి డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ సుధాబిందు, కాకినాడ డీపీటీవో శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా ఆర్టీసీ పర్సనల్ ఆఫీసర్(పీవో) కె.రవి ఈ ప్రక్రియ నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎనిమిది మంది, కాకినాడ జిల్లా నుంచి 13 మంది, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి తొమ్మిది మంది అభ్యర్థులు హాజరయ్యారు. కారుణ్య నియామకాల కింద కండక్టర్, డ్రైవర్, అసిస్టెంట్ మెకానిక్ పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

అన్నవరంలో వాడే బెల్లంలో తక్కువగా సుక్రోజు శాతం నిర్ధారణ పరీక్షలు పూర్తి

అన్నవరం, న్యూస్‌టుడే : కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో నిత్యాన్నదానంలో సాంబారు తయారీ తదితరాల్లో వాడే బెల్లంలో సుక్రోజ్ (తీపి మూలకం), టోటల్ షుగర్స్ శాతం తక్కువగా ఉందని ఆహార కల్తీ నిరోధక శాఖ పరిశీలనలో తేలింది. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాద సమయంలో అన్నవరంలో అన్నదానం, ప్రసాదం తయారీకి వినియోగించే సరకుల నమూనాలను ఆహార తనిఖీ అధికారులు సేకరించారు. అన్నదానంలో వినియోగించే బెల్లం, శనగపప్పు, ప్రసాదం తయారీకి వాడే నెయ్యి, పంచదార, గోధుమలు, జీడిపప్పు నమూనాలను గత నెల 22న సేకరించి నాణ్యత పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. సాంబారు, ప్రతి ఆదివారం నిర్వహించే సూర్య నమస్కారాల పూజకు క్షీరాన్నం, ప్రతి మంగళవారం కొద్దిగా అప్పాల తయారీకి వాడే బెల్లం పరీక్ష ఫలితాలు వచ్చాయి. తేమ, ఆహార రంగులు, సల్ఫర్ డయాక్సైడ్ తదితర 9 రకాల పరీక్షలు చేయగా సుక్రోజు, టోటల్ షుగర్స్ మినహా మిగిలిన అన్నింటిలో ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నట్లు తేలింది. సుక్రోజ్, టోటల్ షుగర్ శాతం మాత్రం ఉండాల్సిన ప్రమాణాల శాతం కన్నా తక్కువ ఉందని ల్యాబ్ పరీక్షల్లో వచ్చింది. శనగపప్పు, గోధుమలు, పంచదార, జీడిపప్పు నమూనాలు ఓ ల్యాబ్ పరీక్షల్లో ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నట్లు ప్రాథమికంగా తేలిందని సమాచారం. అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు. నెయ్యి నమూనాలకు సంబంధించి ఫలితాలు ఇంకా స్పష్టం కావల్సి ఉందని జిల్లా అదనపు ఆహార తనిఖీ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

అంతర్వేది ఆలయానికి రూ. 37.16 లక్షల ఆదాయం

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి హుండీ ఆదాయం రూ. 37,16,312 వచ్చిందని ఆలయ ఏసీ సత్యనారాయణ తెలిపారు. 106 రోజులకు సంబంధించి భక్తులు హుండీల్లో సమర్పించుకున్న కానుకలను పర్యవేక్షణ అధికారి రామలింగేశ్వరరావు సమక్షంలో సిబ్బంది శనివారం తెరిచి లెక్కించారు. ప్రధాన హుండీ ద్వారా రూ.36,37,308, అన్నదాన హుండీ రూ.56,625, అనుబంధ ఆలయం గుర్రాలక్క అమ్మవారి హుండీలో రూ.22,379 మొత్తం రూ.37,16,312 ఆదాయం సమకూరిందని చెప్పారు. ఈవో ప్రసాదరాజు, స్థానికులు పాల్గొన్నారు.

21న ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపికలు

మసీదు సెంటర్ (కాకినాడ): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ఎంపికలు ఈనెల 21న కాకినాడ డీఎస్ఏలో జరుగుతాయని జిల్లా అండర్-14, 17 కార్యదర్శి లంకా జార్జి అన్నారు. టెన్నిస్, సైక్లింగ్ తదితర క్రీడల్లో అండర్- 14, 17 విభాగాల్లో బాలబాలికలకు ఎంపిక పోటీలు వేర్వేరుగా ఉంటాయన్నారు.

గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్టు



యానాం: మోటార్ సైకిల్‌పై గంజాయి తరలిస్తున్న నలుగురు యువకులను శుక్రవారం రాత్రి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ రాజశేఖరన్ వివరాల ప్రకారం.. యానాం ఫెర్రీరోడ్డుకు చెందిన సంగాడి మహేష్‌బాబు, అయ్యన్ననగర్‌కు చెందిన పెసంగి నాని, పెనుపోతు విజయదుర్గావరప్రసాద్, తాళ్లరేవు మండలం సీతారామపురం శివారు ప్రతాప్ నగర్‌కు చెందిన గెడ్డం రాజు అరకులో గంజాయిని విక్రయించేందుకు తరలిస్తుండగా మెట్టకూరులోని రీజెన్సీ పాఠశాల సమీపంలో ఎస్సై మురుగానందన్ గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి గంజాయి, మోటార్‌సైకిల్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	11,500
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	13,000-13,500
కొత్త (పచ్చి) కాయ	12,500-13,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	130-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	220-00
స్కిన్‌లెస్	251-00

రూ.42 కోట్లతో మినీ ఫిషింగ్ హార్బర్ పనులు


అధికారులతో మాట్లాడుతున్న మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని పలు సమస్యలు, అభివృద్ధి పనులపై పుదుచ్చేరి ప్రభుత్వ దిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శనివారం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. యానాంలో స్మార్ట్ పాఠశాలలుగా ఎంపికైన ఏడు బడుల్లో స్మార్ట్ తరగతి గదుల ఏర్పాటు, సీఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న పనులకు టెండర్ల ప్రక్రియ చేపట్టి త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు. రాజీవ్ బీచ్‌లో రాతి శివలింగం, ఏనుగు కాంస్య ప్రతిమల ఏర్పాటుకు టెండర్లపై చర్చించారు. సీఎస్ఆర్, ఇతర అభివృద్ధి పనులకు ఎన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయో అధికారులు వివరాలు అందిస్తే వాటితో పాటు అదనంగా నిధులు తీసుకువస్తానని కృష్ణారావు అధికారులకు సూచించారు. సావిత్రినగర్‌లో రక్షా హరికృష్ణ మినీ ఫిషింగ్ హార్బర్ రెండో విడత పనుల కోసం రూ.42 కోట్లతో టెండర్లను బుధవారం నాటికి పూర్తిచేస్తామని అధికారులు వివరించారు. సమావేశంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, పీడబ్ల్యూడీ, రెవెన్యూ, విద్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



ఇరుసుమండలో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యం

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఇరుసుమండ సెయింట్ జోషఫ్ స్కూల్‌లో కల్చరల్ మీట్ సందర్భంగా శనివారం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏలూరు, దెందులూరు, పోలవరం పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

నృత్యంలో చిన్నారి ప్రతిభ



కొత్తపేట, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల స్థాయిలో హైదరాబాద్ సినీ ఆర్ట్స్ అకాడమీ, నృత్యమాల నాట్య కళా సంక్షేమ సంఘం సంయుక్తంగా రవీంద్రభారతిలో శుక్రవారం సంగీత నృత్య మహోత్సవం నిర్వహించింది. చిన్నారి **గంద్రోతు లేఖన** నృత్య ప్రదర్శన చేసి స్వర్ణ నంది పురస్కారాన్ని కైవసం చేసుకుందని తల్లిదండ్రులు మనోహర్, రమ్యజ్యోతి శనివారం తెలిపారు. ఆమె కొత్తపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది. పాఠశాల ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, లోకేశ్వరరావు, పలువురు పెద్దలు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పంట కాలువలో వ్యర్థాల తొలగింపు

మామిడికుదురు: స్థానిక పంచాయతీ కార్యాలయానికి సమీపంలోని పంట కాలువలో వ్యర్థాలు నిలిచిపోయి దుర్గంధభరితంగా మారిందని స్థానికులు చెప్పిన సమస్యను సర్పంచి గౌస్ మొహిద్దీన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. కూలీలతో వ్యర్థాలను తొలగించి ట్రాక్టర్‌పై దూరంగా తరలించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



స్పందనకు వందనం

మురుగు కాలువలో..

రావులపాలెం పట్టణం: స్థానిక శెట్టిబలిజ నగర్‌లో డ్రెయిన్ పూడుకుపోవడంతో మురుగు పారక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి, సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

పొలాలను ముంచిన కెరటం

ఉప్పునీటితో రైతులకు నష్టం

న్యూస్‌టుడే – మలికిపురం, సఖినేటిపల్లి

అల్పపీడన ప్రభావంతో ఇటీవల సముద్రం నీరు ముందుకు వచ్చి తీరం వెంబడి సరుగుడు, కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులను ముంచేసింది. ఉప్పు నీరు నిలిచిపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు ఎస్సీ, బలహీన వర్గాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెరటాలు తీరందాటి సుమారు 500 మీటర్లు ముందుకు చొచ్చుకురావడంతో తోటల్లో ఉప్పు నీరు చేరింది. ఈ భూములన్నీ చౌడుబారిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీఆర్‌జెడ్ పరిధి లోపల, బయట ఉన్న రొయ్యల చెరువులు సముద్ర కెరటాల్లో కొట్టుకుపోయాయి.

మూడు వేల ఎకరాల్లో..

2006లో సునామీ ప్రభావంతో సముద్రం ముందుకు చొచ్చుకువచ్చింది. కెరటాలు ఎక్కువ దూరం రావడంతో నష్టం తీవ్రంగా ఉందని రైతులు అంటున్నారు. రాజోలు నియోజకవర్గంలోని కరవాక, గొల్లపాలెం, తూర్పుపాలెం, కేశనపల్లి, పడమటిపాలెం, శంకరగుప్తం, చింతలమోరి, కేశవదాసుపాలెం, అంతర్వేదికర, అంతర్వేది దేవస్థానం, పల్లిపాలెం తీర గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలు సముద్ర ఉప్పు నీటి ప్రభావానికి గురయ్యాయని అంచనా. తీరంలో ఎస్సీ సొసైటీ భూములతోపాటు జిరాయితీ భూములు కూడా సముద్ర జలాల్లో మునకకు గురయ్యాయి. అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల్లో కూడా సముద్ర జలాలు ముందుకు రావడంతో అక్కడి తీర గ్రామాల్లోని భూముల్లోనూ ఉప్పు నీరు చేరింది.


పడమటిపాలెంలో ఉప్పునీటిలో సరుగుడు తోట

సొసైటీ భూములు దెబ్బతిన్నాయి



తూర్పుపాలెం, కేశనపల్లి ఎస్సీ సొసైటీ భూములు సముద్రనీటితో ముంపునకు గురయ్యాయి. తూర్పుపాలెంలో మా సొసైటీకి చెందిన సుమారు 150 ఎకరాల సరుగుడు తోటలు, కొబ్బరి తోటలు ఉప్పునీటి ప్రభావానికి గురయ్యాయి. రైతులకు నష్టం తప్పదు. – రాజారత్నం, ఎస్సీ సొసైటీ సభ్యుడు, తూర్పుపాలెం

సంవత్సరాల తరబడి ఉప్పునీటి ప్రభావం



సముద్ర నీటి ప్రభావానికి గురైన మా భూములు ఐదారు సంవత్సరాల వరకు తేరుకోలేవు. ఉప్పు నీటి వల్ల ప్రస్తుతం ఉన్న సరుగుడు తోటలు దెబ్బతింటాయి. దిగుబడి క్షీణిస్తుంది. భూములన్నీ చౌడుబారి పంటలు వేయడానికి పనికిరాని పరిస్థితి ఉంటుంది. నాకు సంబంధించి రెండెకరాల సరుగుడు, కొబ్బరి తోటలు ఉప్పు నీటిలో ఉన్నాయి. – నల్లి దుర్గారావు, కౌలు రైతు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఉప్పునీటితో మునిగిన సరుగుడు, కొబ్బరి తోటల్లో నిల్వ నీటిని బయటికి మళ్లించాలి. కొబ్బరి తోటలో ఉప్పు నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే ఆకులు పసుపు రంగులోకి మారి ఎదుగుదల తగ్గి మొవ్వు కుళ్లు తెగులు వచ్చే అవకాశం ఉంటుంది. మొవ్వు కుళ్లిన భాగాన్ని తీసివేసి తగులబెట్టాలి. గిడసబారి కురచ ఆకులున్న చెట్ల మొవ్వులోని పీచును కోసి ఆకులు సులభంగా బయటికి వచ్చేలా చేయాలి. అధిక వర్షాలు కురిస్తే ఉప్పు నీటి ప్రభావం తగ్గుతుంది. కొబ్బరి చెట్లకు యూరియా, సూపర్, పొటాష్ ఎరువులు వాడాలి. పచ్చిరొట్ట మొక్కల్ని పెంచి భూమిలో కలియదున్నితే ఫలితం ఉంటుంది. – దిలీప్‌కుమార్, ఉద్యాన శాఖ అధికారి

వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధికి చర్యలు

మలికిపురం, రాజోలు: రాజోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చెప్పారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సెకండరీ హెల్త్ సర్వీస్ డైరెక్టరుకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సీహెచ్‌సీ నిధులతో ఆసుపత్రి అభివృద్ధి పనులకు 21న శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న భవనానికి పైఅంతస్తు నిర్మాణం చేపట్టనున్నట్లు, వైద్య వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. కార్పొరేట్ స్థాయిలో భవనం ఆధునికీకరణ, పార్కు నిర్మాణం ఉంటాయన్నారు. ఆసుపత్రిలో తగిన వైద్య నిపుణులు, నర్సులు, సిబ్బంది నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పారు.

సమగ్ర సస్యరక్షణపై అవగాహన పెంచుకోవాలి

పి.గన్నవరం: వ్యవసాయ శాఖలో క్షేత్ర స్థాయి సిబ్బంది సమగ్ర సస్య రక్షణ విధానాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వి. బోసుబాబు సూచించారు. పి.గన్నవరంలోని ఏడీఏ కార్యాలయంలో మండలాలకు చెందిన రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శనివారం జరిగిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. క్రాప్ డైరీ సిస్టం గురించి అవగాహన కల్పించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ రాజశేఖర్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.నందకిషోర్, పి.గన్నవరం ఏడీఏ రామ్మోహనరావు, ఏవోలు ఏకే ఎస్ కుమార్, సీహెచ్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

మామిడికుదురు: ఆదుర్రులో పేద కుటుంబానికి చెందిన నేరేడుమిల్లి ఆదిలక్ష్మి కుమారులిద్దరూ అనారోగ్యంతో బాధ పడుతుండటంతో ఆదర్శ ఆంధ్ర యూత్ కువైట్ ఆధ్వర్యంలో రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. నిర్వాహకులు, స్థానిక నాయకులు వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.


వేగివారిపాలెంలో కొబ్బరికాయ కొడుతున్న వరప్రసాద్


పేరవరంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన బండారు


అంబాజీపేట: భూమి పూజ నిర్వహిస్తున్న గిడ్డి

పల్లె పండుగతో అభివృద్ధికి పెద్దపీట

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం మెర్లపాలెం, లొల్ల, పేరవరం, బొబ్బర్లంక నార్కెడమిల్లి, అంకంపాలెంలో రహదారులు, డ్రెయిన్ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, ముళ్లపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ భూమిపూజ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు బుడిద వరలక్ష్మి, సర్పంచులు వాసంశెట్టి రేవతి, మట్టపర్తి నాగరాజు, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: నియోజకవర్గంలో రూ.11.30 కోట్లతో 206 సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చెప్పారు. వేగివారిపాలెం, కడలి, బి.సావరం, పాలగుమ్మిలో సీసీ రహదారుల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఎంపీపీ కేతా శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే భూ సమస్యల పరిష్కారం



రైతుల నుంచి అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దారు ప్రకాష్‌బాబు

ఆలమూరు న్యూస్‌టుడే: రీ సర్వే భూ సమస్యలపై నిర్వహిస్తున్న గ్రామ సభల్లో అందించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని తహసీల్దారు కెజె ప్రకాష్‌బాబు తెలిపారు. శనివారం కలవచర్లలో నిర్వహించిన సదస్సులో గ్రామ ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని అర్జీలు అందజేశారు. సర్పంచి బెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం గ్రామీణం: ఈతకోట పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. భూముల రీసర్వే వల్ల నష్టపోయిన రైతుల నుంచి తహసీల్దార్ ఎం.ముక్తేశ్వరరావు అర్జీలు స్వీకరించారు. 15 అర్జీలకు గ్రామ పరిష్కారం చూపిస్తున్నామన్నారు. 54 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు.

అంబాజీపేట: ముక్కామల సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొని అర్జీలు స్వీకరించారు. సర్వేయర్ గీతారమేష్, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పనికిరాని వస్తువు అంటూ ఏదీ ఉండదని, వాటి వల్ల ప్రయోజనాలు కూడా ఉంటాయని నారాయణ పాఠశాల ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ మూర్తి అన్నారు. రావులపాలెంలోని నారాయణ పాఠశా

వ్యర్థాలతో అనేక ప్రయోజనాలు

లలో శనివారం వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ గోడపత్రికలను ఆవిష్కరించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

రావులపాలెం పట్టణం: ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు వివరించి సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని లాంప్ స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ అన్నారు. అమలాపురం రోడ్డులోని పారా సంస్థలో సీబీఆర్ కోఆర్డినేటర్ మహిమరావు ఆధ్వర్యంలో రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు శనివారం ప్రత్యేక ప్రతిభావంతుల పిల్లలకు బోధన, తదితర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. దివ్యాంగుల చట్టంలో పొందుపరిచిన 21 రకాల వైకల్యాలకు సంబంధించి సంస్థ ముద్రించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఎంఈవోలు శ్రీనివాస్‌రాజు, నాగకుమార్, ప్రొఫెసర్ సుధీర్‌బాను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలబాలాజీస్వామికి విశేష పూజలు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీస్వామి, అమ్మవార్ల మూలవిరాట్లకు అర్చకులు పుష్పాలంకరణ చేసి విశేషార్చనలు జరిపారు. శాశ్వత నిత్యాన్నదాన పథకం, వివిధ టికెట్ల విక్రయాల ద్వారా రూ.1.51 లక్షల ఆదాయం వచ్చినట్లు ఇన్‌ఛార్జి ఏసీ సత్యనారాయణరాజు తెలిపారు.

మందేశ్వరస్వామికి అభిషేకాలు: కొత్తపేట: మందపల్లిలోని మందేశ్వరస్వామికి శనివారం అభిషేకాల ద్వారా రూ. 1,26,635, ప్రసాదం విక్రయాలు, విరాళాలు రూ. 28500 చొప్పున మొత్తం రూ. 1,55,135 ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

22న పలివెలలో సీతారామ కల్యాణం: భద్రాచలం: కొత్తపేట మండలం పలివెల గ్రామంలో శ్రీభక్తాంజనేయస్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణోత్సవం ఈనెల 22న నిర్వహించనున్నారు. రామ ప్రచార రథం ఒక రోజు ముందుగానే అక్కడకు వెళ్లనుంది.


పినపళ్లలో తద్ది పూజలు నిర్వహిస్తున్న మహిళలు


ఊదలమ్మ గౌడపాలెంలో తులసమ్మకు పూజలు


మామిడికుదురులో...


ముక్కామలలో వాయనం తీసుకుంటూ...

సంప్రదాయబద్ధంగా అట్లతద్ది

మామిడికుదురు, మలికిపురం, అంబాజీపేట, ఆలమూరు, సఖినేటిపల్లి, ఆత్రేయపురం: అట్లతద్దిని మహిళలు శనివారం ఆధ్యాత్మికోత్సాహంతో నిర్వహించుకున్నారు. నదీపాయలు, పంట కాలువల్లో గౌరీదేవి, గంగమ్మకు కుంకుమార్చనలు చేశారు. గోమాత చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు జరిపారు. ముత్తయిదువలకు వాయినాలు అందజేశారు. పలువురు యువతులు ఊయలలూగి కేరింతలు కొట్టారు. మలికిపురం మండలం మేడిచర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినుల ఆధ్వర్యంలో విద్యార్థినులు అట్లతద్ది వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. చేతులకు గోరింటాకు పెట్టుకుని అలరించారు. సంప్రదాయ ఆటలు ఆడి, ఊయలలు ఊగి ఆకట్టుకున్నారు. సంప్రదాయబద్ధంగా గౌరీదేవికి పూజలు చేశారు.

కళాశాల యాజమాన్యంతో కొలిక్కిరాని చర్చలు

మలికిపురం: ఎమ్వీఎన్, జేఎస్ అండ్ ఆర్వీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఏఎఫ్‌డీటీ పాలకవర్గంతో పోలీసు అధికారులు జరిపిన చర్చలు కొలిక్కి రాలేదు. కళాశాల అధ్యాపకులు జీతాలు ఇవ్వాలని డిమాండు చేస్తూ 38 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. పాలకవర్గానికి, అధ్యాపకులకు మధ్య పరిష్కారం కుదర్చాలన్న కొత్తపేట డీఎస్పీ సూచనలతో రాజోలు సీఐ నరేశ్‌కుమార్, మలికిపురం ఎస్సై సురేశ్ శనివారం మలికిపురంలో చర్చలు జరిపారు. కరస్పాండెంట్ మంగెన వెంకటసత్యనారాయణమూర్తి, కోశాధికారి జాన శంకర్రావు, సభ్యుడు రుద్రరాజు పద్మరాజు, ప్రిన్సిపల్ తోరం సతీశ్‌లతో మాట్లాడారు. ఆందోళన చేస్తున్న అధ్యాపకుల్లో నలుగురు మినహా మిగతా వారిని పిలవాలని కరస్పాండెంట్ షరతు పెట్టడంతో చర్చలకు విఘాతం ఏర్పడింది. పాలకవర్గం తరఫున వచ్చిన విశ్రాంత అధ్యాపకుడు సుంకర వెంకటరత్నం కరస్పాండెంట్ నిర్ణయాన్ని తప్పుపట్టి చర్చల నుంచి బయటికి వెళ్లిపోయారు. విద్యార్థి సంఘాలు కూడా కరస్పాండెంట్ నిర్ణయాన్ని తప్పుపట్టాయి. సమస్య పరిష్కారానికి సహకరించాలని సీఐ, ఎస్సైలు కరస్పాండెంట్‌కు విజ్ఞప్తి చేస్తూ ఆదివారం కొత్తపేట డీఎస్పీ కార్యాలయంలో సమావేశానికి రావాలని సూచించి వెళ్లిపోయారు.

ఉచిత ఇసుక విధానం సమర్థంగా అమలు: కలెక్టర్


ఊబలంక ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

రావులపాలెం గ్రామీణం, కొత్తపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని సమర్థంగా అమలు చేసేందుకు అధికారులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. రావులపాలెం మండలం ఊబలంక ఇసుక ర్యాంపును శనివారం ఆయన కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ తదితరులతో కలిసి పరిశీలించారు. గోదావరి నీటి ప్రవాహం మరింత తగ్గిన తరువాత ఇసుక తవ్వకాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కొత్తపేట ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ ఇసుక లభ్యత, బుకింగ్, వాహనాల సరఫరా, రీచ్‌ల నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఇసుక రీచ్‌ల సరిహద్దులను మ్యాప్‌ల ఆధారంగా గుర్తించడం, నిర్వహణపై పలు సూచనలు చేశారు. కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి అశోక్‌కుమార్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎల్‌ఎం సభ్యులతో సమీక్ష...

ఉపాధి హామీ పథకం పనుల పరిశీలనకు కేంద్రం నుంచి వచ్చిన జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం (ఎన్ఎల్ఎం) సభ్యులు కొత్తపేట ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ మహేష్‌కుమార్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో ఈ పథకం ద్వారా అమలు చేస్తున్న పనులు, 7 రిజిస్టర్లు, సమాచార బోర్డులు, తదితర అంశాలపై కలెక్టర్‌కు వివరించారు. డ్వామా పీడీ మధుసూదన్, పి.గన్నవరం ఏపీడీ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాంపులు సందర్శించిన జేసీ...

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉచిత ఇసుక అందించనున్న నేపథ్యంలో ఆత్రేయపురం మండలంలోని పులిదిండి, వద్దిపర్రు ఇసుక ర్యాంపులను జాయింట్ కలెక్టర్ నిశాంతి శనివారం పరిశీలించారు. వరద నీటి ప్రవాహ అడ్డంకులు, తవ్వకాలు ప్రారంభించే అవకాశాలు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామిని జేసీ నిశాంతి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ సిబ్బంది, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శనం చేయించి, స్వామివారి చిత్రపటం అందజేశారు.


అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జేసీ

వర్షం ధాటికి రహదారులు అస్తవ్యస్తం

మామిడికుదురు, న్యూస్‌టుడే: వీడకుండా కురిసిన భారీ వర్షానికి శనివారం మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు అస్తవ్యస్తంగా మారడంతో స్థానికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పాశర్లపూడిలోని కొండాలమ్మచింత 216 జాతీయ రహదారి కూడలి చెరువులా మారింది. అప్పనపల్లి కాజ్‌వే నుంచి 200 మీటర్ల మేర, అక్కడ్నించి అప్పనపల్లిబాడవ వరకు రెండు కిలోమీటర్ల మేర రహదారులు కంకర తేలి వర్షపు నీటితో నిండిపోవడంతో స్థానికులు యాతనలకు గురయ్యారు.

అయినవిల్లి: అయినవిల్లి పేదపేట, కొత్తకాలనీ, వెలువలపల్లిలో ఎంఎస్ఎన్‌రావు కాలనీ, తొత్తరమూడి బాలయోగి కాలనీ, నేదునూరు పెదపేట తదితర కాలనీల్లో రహదారులు నీట మునిగాయి. అక్రమ నిర్మాణాల కారణంగా ముంపునీరు కిందకు పోయే మార్గం లేక పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి.

కూలిన భారీవృక్షంతో అవస్థలు

పి.గన్నవరం: రాజవరం-పొదలాడ ఆర్ అండ్‌బీ రహదారిలో చాకలిపాలెం వద్ద శనివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో భారీవృక్షం అడ్డంగా పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. వర్షాలు, ఈదురుగాలులకు మండలంలో పలు రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

★ అంబాజీపేట మండలంలో మాచవరం, అంబాజీపేట ముక్కామల, పుల్లేటికుర్రు గ్రామాల్లో ప్రధాన రహదారులు ముంపుబారిన పడ్డాయి.


చాకలిపాలెం వద్ద రహదారికి అడ్డంగా కూలిన వృక్షం

మలుపుతో ఇక్కట్లు



మండలంలో లొల్లలాకుల నుంచి కట్టుంగ వెళ్లే రహదారిపై కాలువ రేవులో ఉన్న కల్వర్టు వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. రక్షణ గోడలు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆత్రేయపురం మండల కేంద్రంలోని కళాశాల, కార్యాలయాలకు ఎంతో మంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను తరలించుకుంటూ ఉంటారు. ఈ విషయాన్ని ర.భ ఏఈ మణికుమార్ వద్ద ప్రస్తావించగా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు కల్వర్టుకు రక్షణ గోడ నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. – **న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

శిథిల వంతెనలు... ప్రమాద సంకేతాలు

న్యూస్‌టుడే – అయినవిల్లి

గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. రెయిలింగ్‌లు ధ్వంసమై, స్లాబ్‌లు పెచ్చులూడి పోతుండటంతో వాహన చోదకులు, ప్రయాణికులు రాకపోకలకు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నేదునూరు, ముక్కామల వెళ్లే ప్రధాన రహదారిలో అయినవిల్లి-విలస పంట కాలువపై ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరింది. రెండు వైపులా రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. కింది భాగంలో స్లాబు బీటలు వారింది. నిర్మించి ఆరు దశాబ్దాలు దాటడంతో ఇనుప చువ్వలు తుప్పు పట్టి పెచ్చులు ఊడిపడుతున్నాయి. వంతెన సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం నిమిత్తం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో మరింత ప్రమాదకరంగా మారింది. నేదునూరు, ముక్కామల, కొత్తపేట నుంచి రావులపాలెం, తణుకు తదితర ప్రాంతాలకు రైతులు ధాన్యం, అరటి, కొబ్బరి ఉత్పత్తులను ఈ రహదారి మీదుగా రవాణా చేస్తుంటారు. తొత్తరమూడి, ఎస్.మూలపొలం, కొండుకుదురు గ్రామాల్లో బొబ్బర్లంక-ముక్తేశ్వరం పంట కాలువపై ఉన్న కాలిబాట వంతెనలు రెయిలింగ్ దెబ్బతిన్నాయి. స్లాబులు బీటలు వారుతున్నాయి. లంక ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు పశువులను తీసుకువెళ్లేటప్పుడు అదుపుతప్పి కాలువలో పడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెనల దుస్థితిపై ర.భ. శాఖ జేఈ రమేష్‌ను వివరణ కోరగా, విలస ఛానల్‌పై అయినవిల్లి గ్రామంలో వంతెనను పరిశీలించినట్లు తెలిపారు. దీన్ని తొలగించి కొత్త వంతెన నిర్మించేందుకు రూ.20 లక్షల అంచనాలతో ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొండుకుదురు, ఎస్.మూలపొలంలో కాలిబాట వంతెనలను పరిశీలించి తగు చర్యలు చేపడతామని తెలిపారు.


ఎస్.మూలపొలంలో దెబ్బతిన్న రెయిలింగ్


అయినవిల్లిలో విలస ఛానల్‌పై శిథిలావస్థకు చేరిన వారధి

కిరీటం అపహరణ కేసులో మహిళ అరెస్టు

తణుకు గ్రామీణం: మండలంలోని వేల్పూరు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 15న గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి స్వామి వారి 500 గ్రాముల వెండి కిరీటాన్ని అపహరించుకుపోయిన ఘటనకు సంబంధించి మహిళను అరెస్టు చేసినట్లు గ్రామీణ ఎస్సై ఏజీఎస్ మూర్తి తెలిపారు. సీసీ పుటేజీ ఆధారంగా మలికిపురం గ్రామానికి చెందిన అల్లం దేవి అలియాస్ దుర్గను అరెస్టు చేసి, కిరీటాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడిబాడవ వద్ద శనివారం ఊక లారీని ఢీకొట్టి వ్యాన్ బోల్తా పడటంతో రెండు వాహనాల డ్రైవర్లు, క్లీనర్లు నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. బోల్తా కొట్టిన వాహనాన్ని పైకి తీసేందుకు చేపట్టిన పనులతో జాతీయ రహదారిపై రెండున్నర కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం



సన్నవిల్లిలో అభ్యంతర పత్రం స్వీకరిస్తున్న అధికారులు

భూసర్వేకు 40 అర్జీలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గతంలో జరిగిన భూ రీసర్వేపై సన్నవిల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో 40 మంది నుంచి అభ్యంతరాలు స్వీకరించినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి చిక్కం జంగమయ్య, తహసీల్దారు వి.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి తాతాజీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్వకొలను తాతాజీ శనివారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తాతాజీకి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు అమలాపురం నుంచి ర్యాలీగా ఆయన మంగళగిరి చేరుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఏడిద శ్రీను, లింగోలు పండు, ఆర్డీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో కల్వకొలను తాతాజీ

మేమున్నాం.. మీకు తోడుగా

స్పందనకు వందనం



ట్యాంకు శుభ్రం

కాట్రేనికోనలోని తాగునీటి ట్యాంకులో నాచు పట్టింది. నీటిలో నలకలు వస్తున్నాయని స్థానికులు 'ఈనాడు' దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. సిబ్బందితో ట్యాంకును శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు.

తొలగిన చెత్త

రామాలయం సమీపంలోని రోడ్డుపక్కన చెత్త పేరుకుపోయింది. ఈ విషయాన్ని స్థానికులు చెప్పగా సమస్యను సర్పంచి సుధాకర్‌కు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించారు. సిబ్బందితో పరిసరాల్లోని చెత్తను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

సమయం: ఉ॥ 10 గం॥ నుంచి మ॥ ఒంటి గంట మధ్య
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
అమలాపురం: 79811 19595, ముమ్మిడివరం: 80085 74166

రాష్ట్ర యువజనోత్సవాలకు ఎంపిక

కాట్రేనికోన, న్యూస్‌టుడే: అమలాపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్-2024లో కళాశాలకు చెందిన సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం.ప్రియాంక ప్రతిభతో మొదటిస్థానంలో నిలిచి రాష్ట్ర యువజనోత్సవాలకు ఎంపికైందని చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసకుమార్ తెలిపారు. 3డీ ప్రింటింగ్ అంశంపై ఉపన్యాస పోటీల్లో ఆమె పాల్గొందని వివరించారు.



ప్రియాంకను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

మార్గం.. దారుణం

నిర్వహణ కొరవడి.. అధ్వానంగా మారి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రంలోని ప్రధాన పట్టణం అమలాపురంలో రహదారులు దారుణంగా మారాయి. నిర్వహణ కొరవడి అధ్వానంగా తయారయ్యాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అయిదేళ్లూ రహదారులు, సిమెంట్ రోడ్లను అభివృద్ధి చేయకుండా గాలికొదిలేయడంతో స్థానికులతో పాటు వాహనచోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పట్టణంలో గతంలో వేసిన రోడ్లును ఓఎన్‌జీసీ సమకూర్చిన నిధులతో నిర్మించారు ముఖ్యంగా నల్లవంతెన నుంచి ఎర్రవంతెన వరకు రహదారి, ఎన్టీఆర్ మార్గ్, యర్రమిల్లివారి వీధి, భూపయ్య అగ్రహారం రోడ్డు, శ్రీదేవి మార్కెట్ రోడ్డు, కె.అగ్రహారం రోడ్లు దారుణంగా ఉన్నాయి. గ్రేడ్-1 మున్సిపాలిటీగా గుర్తింపు పొందిన పట్టణంలో అక్కడక్కడ గ్రావెల్ రోడ్లు నిర్మించడం ఏంటని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు.

1.5 కిలోమీటర్ల నరకం..



పట్టణంలోని 1.5 కి.మీ. పొడవైన నల్లవంతెన, ఎర్రవంతెన మధ్యలోని రహదారి అధ్వానంగా మారింది. గత అయిదేళ్లలో అభివృద్ధికి నోచుకోకపోవడంతో గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి లేచి చెంతనే ఉన్న గృహాల్లోకి చేరడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత సంవత్సర కాలంలో రూ.10 లక్షలతో గుంతలను తాత్కాలికలికంగా పూడ్చి మమ అనిపించారు. రూ.2 కోట్లతో మాజీ మంత్రి విశ్వరూప్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మూడున్నరేళ్లు గడిచినా పనులు ప్రారంభించలేదు.

శిథిలమైన ఎన్టీఆర్ మార్గ్

అమలాపురం ప్రధాన పంటకాలువకు కుడివైపు గట్టుపై నల్లవంతెన నుంచి ఎర్రవంతెన వరకు దివంగత లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సి.బాలయోగి కృషితో ఎన్టీఆర్ మార్గ్‌గా రెండు దశాబ్దాల క్రితం సిమెంట్ రహదారి తీర్చిదిద్దారు. ఇదే మార్గంలో ఆర్డీవో, రహదారులు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయాలు, ఎస్పీ బంగ్లా, ఆర్డబ్ల్యూఎస్, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్, తాలుకా పోలీస్ స్టేషన్, సీడీపీవో తదితర కార్యాలయాలున్నాయి. ఇంతటి కీలకమైన సిమెంట్ రహదారి బీటలువారి ఛిద్రమైంది. గతంలో మాజీ మంత్రి క్యాంపు కార్యాలయంగా ఉపయోగించిన కాటన్ అతిథిగృహం ఎదురుగా ఉన్న రోడ్డు అధ్వాన్న స్థితికి చేరినా పట్టించుకునే నాథుడే లేడు. బీటలువారిన సిమెంట్ రహదారికి కనీసం మరమ్మతులు చేపట్టకుండా అలాగే వదిలేశారు. వర్షం కురిస్తే నీరు వెళ్లే దారిలేక రోడ్డు జలమయమవుతోంది.



ముక్కలైన సిమెంట్ రహదారి..



పట్టణ నడిబొడ్డున వ్యాపార కేంద్రమైన శ్రీదేవి మార్కెట్ యర్రమిల్లివారివీధికి వెళ్లే రహదారిని నాలుగేళ్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు కాని పనులు చేపట్టడం లేదు. పైపులైన్ వేసిన నిడివితో పాటు మిగిలిన రోడ్డు అంతా శిథిలావస్థకు చేరింది. నాలుగు వార్డుల ప్రజలు ఉపయోగించే భూపయ్య అగ్రహారం రోడ్డు ముక్కముక్కలైంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో వాహనదారులు భయం గుప్పిట్లో రాకపోకలు సాగిస్తున్నారు.

పట్టణంలో గ్రావెల్ రోడ్లా..?

కిమ్స్ ఆసుపత్రి నుంచి హౌసింగ్ బోర్డు కాలనీకి వెళ్లే రహదారి, విత్తనాలవారి కాలువగట్టు నుంచి అబ్బిరెడ్డివారి వీధికి వెళ్లే రహదారి ఇంకా గ్రావెల్ రహదారులుగానే మిగిలిపోయాయి. వర్షాలు కురిస్తే బురదమయమై ఎదురవుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.

త్వరలో నిర్మాణం..

పట్టణంలోని యర్రమిల్లివారివీధి రోడ్డుకు రూ.5 లక్షలు, భూపయ్య అగ్రహారానికి రూ.40 లక్షలు కేటాయించినా పనులు ప్రారంభం కాలేదు. వీటిపై కౌన్సిల్ సమావేశంలో తీర్మానించి పనులు చేపడతాం. పట్టణ బృహత్తర ప్రణాళికలో భాగంగా రహదారుల నిర్మాణం చేపడతాం.

- కేవీవీఆర్.రాజు, మున్సిపల్ కమిషనర్

నిత్యాన్నదాన పథకానికి వితరణ

ఐ.పోలవరం: వీరేశ్వరస్వామి ఆలయ నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు గ్యాస్ పొయ్యిని బహూకరించారు. మురమళ్ల గ్రామానికి చెందిన నూలు వీరబాబు దంపతులు రూ.8 వేల విలువైన స్టవ్‌ను ఆలయ పర్యవేక్షకుడు కఠారి శ్రీనివాసరాజుకు శనివారం అందించారు. దాత వీరబాబు దంపతులను అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు.

రాష్ట్ర పోటీలకు దేవగుప్తం విద్యార్థి



అల్లవరం: దేవగుప్తంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లాడి రాజు అండర్-17 వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడని హెచ్ఎం తెలిపారు. ఈనెల 15న కాకినాడలో జరిగిన జిల్లాస్థాయి పోటీల ఫలితాలు శనివారం విడుదల చేశారని, ఈనెల 21, 22 తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్ర పోటీలకు రాజు ఎంపికయ్యాడని వివరించారు.

గర్భిణులకు పోషకాహారం పంపిణీ

అల్లవరం: బోడసకుర్రు పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు శనివారం సర్పంచి విజయలక్ష్మి పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రతిభను చాటి.. మేటిగా నిలిచి..

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: ప్రతిభాపాటవ పోటీలకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోటీ పరీక్షలో విద్యార్థులు ప్రతిభను చాటారు. అమలాపురం నారాయణ ఈటెక్నో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 'ఇంటర్నెట్ వినియోగంతో లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించగా వారు తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభను న్యాయనిర్ణేతలు గుర్తించి అల్లూరి లతిక, పేట సాయిషణ్ముఖ సహస్ర, అడపా రవిశంకరిలను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపికచేశారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను నారాయణ ఈటెక్నో పాఠశాల ఏజీఎం ఎన్.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ రామచంద్ర, ఆకెళ్ల వెంకటేశ్వరరావు, ఎన్.స్వరూప, సూర్యవంశీ తదితరులు అందజేశారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు



విజేతలతో నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ రామచంద్ర తదితరులు

గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. ఇమ్మిడివరప్పాడు, రోళ్లపాలెం, చిందాడగరువు, తాండవపల్లి, కామనగరువు, రెడ్డిపల్లి గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పలు అభివృద్ధి పనులకు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబుతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాప చేశారు. అయిదేళ్ల పాటు వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని, కూటమి ప్రభుత్వం గ్రామాలను మరింతగా అభివృద్ధి చేస్తోందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శ్రీహరిరామ్‌గోపాల్, మాజీ ఎంపీపీలు బొర్రా ఈశ్వరరావు, యెరుబండి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు మల్లుల పోలయ్య, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.



కామనగరువులో శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు

మౌలిక వసతులతో..

అల్లవరం: గ్రామాల్లో సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరించి మౌలిక వసతులు కల్పించేందుకు రూపొందించిన కార్యక్రమమే పల్లెపండుగని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. శనివారం మండలంలోని కోడూరుపాడు, గూడాల, తాడికోన గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వారం రోజులుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. వీటిని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో స్థానిక, పార్టీ నేతలు, దెందుకూరి సత్తిబాబురాజు, పంపిరెడ్డి కాశీ, పోలిశెట్టి భాస్కరరావు, ప్రసాద్, సర్పంచులు పాల్గొన్నారు.

పునాదుల్లోనే తాగునీటి ట్యాంకులు

గ్రామాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ఓవర్‌హెడ్ ట్యాంకులు లేక ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల లబ్ధి కోసం పలు గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణం చేపట్టినా సమయానికి నిధులు మంజూరు చేయకపోవడంతో ఆయా చోట్ల పునాదుల దశలోనే నిర్మాణాలు నిలిచిపోయాయి. మండలంలోని చల్లపల్లి పంచాయతీ వాసాలతిప్పలో ఓహెచ్ఆర్ ట్యాంకు పునాదుల వరకు వచ్చి ఆగిపోయింది. కుళాయిలు ఉన్నప్పటికీ తాగునీరు మాత్రం సక్రమంగా రావడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం**



ఈవీఎం గోదాము పరిశీలన



గోదాము రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం ఎయిమ్స్‌లోని ఈవీఎం గోదామును కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఎయిమ్స్ భవనం మూడో అంతస్తు స్ట్రాంగ్‌రూమ్‌లోని ఈవీఎంలు, వీవీప్యాట్‌లు భద్రపర్చిన గోదాము సీల్‌ను రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాము వద్ద రక్షణ చర్యలకు సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలా గోదాము తనిఖీలు చేపట్టి నివేదిక పంపుతున్నామని కలెక్టర్ చెప్పారు. మూడు నెలలకోసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలిస్తామని వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, తహసీల్దారు సుబ్బలక్ష్మి, డీటీ శివరాజు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

21న కాకినాడలో ధర్నా

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 21న కాకినాడలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు కోరారు. శనివారం అమలాపురంలో సమావేశమైన నాయకులు కార్యాచరణ ప్రకటించారు. డిమాండ్ల సాధనకు నిర్వహించే ఆందోళనకు సహకార సంఘాల ఉద్యోగులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రరావు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

అసభ్య ప్రవర్తన.. పోక్సో కేసు నమోదు

కాట్రేనికోన: ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేశామని కాట్రేనికోన ఎస్సై అవినాష్ తెలిపారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదులో వివరాల మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలికతో స్థానికుడు వాకపల్లి ఏసు అసభ్యంగా ప్రవర్తించాడు. అనంతరం రాత్రి ఇంటికి వచ్చి తలుపులు కొట్టి బాధితురాలిని భయభ్రాంతులకు గురిచేశాడు. అలాగే వీధిలో ఆమె ప్రవర్తనపై ఆరోపణలు చేస్తున్నాడు. ఈ విషయాన్ని బాలిక ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు చెప్పగా శుక్రవారం రాత్రి వారు పోలీసులను ఆశ్రయించారు.

భక్తిశ్రద్ధలతో అట్లతద్ది

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అట్లతద్దోయ్ ఆరట్లు.. అంటూ కొత్తగా పెళ్లయిన మహిళలు, పెళ్లికాని యువతులు అమలాపురంలో శనివారం సందడి చేశారు. చేతులకు గోరింటాకు పెట్టుకుని ఇంటిలో, జలవనరుల వద్ద ప్రత్యేకంగా గౌరీపూజలు నిర్వహించారు. అనంతరం ఆరుబయట ఊయల ఊగుతూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఎర్రవంతెన, నల్లవంతెన, ఈదరపల్లి పంటకాలువలో తడుస్తూనే కొందరు మహిళలు పూజలు చేస్తూ కనిపించారు.



అమలాపురం గాంధీనగర్‌లో పూజలు చేసిన మహిళలు

ముమ్మిడివరం: గ్రామాలు, పట్టణాల్లో తెల్లవారుజాము నుంచే సందడి ప్రారంభమైంది. ఉపవాసాలు ఉన్న పలువురు సంప్రదాయబద్ధంగా కొత్త పెళ్లికూతుళ్లు, ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చారు. సాయంత్రం కాలువలు, చెరువుల వద్ద గౌరీపూజ చేశారు.

కాట్రేనికోన: మండలవ్యాప్తంగా గౌరిదేవికి అట్లు నైవేద్యంగా సమర్పించి మహిళలు పూజలు చేశారు. పంటకాలువల వద్ద ప్రత్యేకపూజలు, దీపారాధన చేశారు. కొందరు దీపాలు నీటిలో వదిలారు. యువతులు ఊయల ఊగుతూ సందడిగా గడిపారు.

ఘాట్ల వద్ద ఇక్కట్లు..

యానాం: అట్ల తదియ సందర్భంగా యానాంలో శనివారం సందడి వాతావరణం నెలకొంది. రాజీవ్ బీచ్ స్నానఘాట్ వద్ద గోదావరి చెంతన గౌరీపూజ చేయడానికి వెళ్లిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవలి వరదలతో పేరుకుపోయిన బురదను అధికారులు తొలగించకపోవడంతో మహిళలు అవస్థలు ఎదుర్కొన్నారు. బురదలోంచే వెళ్లి పూజలు చేశారు.



ముమ్మిడివరం బాలయోగికాలువ గట్టుపై గౌరీపూజలో మహిళలు



యానాం ఘాట్ వద్ద బురద, చెత్త మధ్యలోనే పూజలు

పుట్టినరోజున సేవా కార్యక్రమాలు

అమలాపురం పట్టణం: జనసేన పార్టీ నాయకుడు గండి స్వామినాయుడు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఏరియా ఆసుపత్రిలో కౌన్సిలర్ గండి దేవిహారిక ఆధ్వర్యంలో అన్నదానం, రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు.

సాంకేతిక సాధనలో ప్రతిభ

ఐ.పోలవరం: అమలాపురంలో నిర్వహించి జిల్లాస్థాయి సాంకేతిక సాధన (డిజిటల్ క్వెస్ట్)లో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని నక్కా సత్యశ్రీమీనన్ ద్వితీయ స్థానం సాధించిందని ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు తెలిపారు.

చెట్లకొమ్మలు, పొదుల తొలగించారు..

ఈనాడు కథనానికి స్పందన

ఉప్పలగుప్తం: కిత్తన చెరువు గ్రామంలోని పలుచోట్ల విద్యుత్తు స్తంభాలకు అల్లుకున్న పొదలు, పిచ్చిమొక్కలను శనివారం తొలగించారు. వీటితో తరచుగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతోందని ఈనెల 14న 'ఈనాడు'లో నిర్లక్ష్యం అల్లుకుంది శీర్షికన ప్రచురించిన చిత్ర కథనంపై అధికారులు స్పందించారు. విద్యుత్తు సిబ్బంది చెట్ల కొమ్మలు, పొదలను తొలగించారు.

క్రీడాకారులకు పోషకాహారం అందజేత

యానాం: యానాంలోని వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్‌కు హాజరయ్యేందుకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఓల్డేజ్ హోం ద్వారా ఉదయం పాలు, గుడ్లు అందిస్తున్నామని పుదుచ్చేరి ప్రభుత్వ దిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈనెల 25న మహేలో, డిసెంబరులో యానాంలోని వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో జరిగే పుదుచ్చేరి రాష్ట్ర స్పోర్ట్స్‌మీట్‌కు హాజరయ్యేందుకు యానాంకు చెందిన 54 మంది క్రీడాకారులు శిక్షణ తీసుకుంటున్నారని వివరించారు. వీరికి ఉదయం పాలు, రెండు గుడ్లు ఓల్డేజ్ హోం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామన్నారు.



క్రీడాకారులకు పాలు, గుడ్లు అందిస్తున్న మల్లాడి కృష్ణారావు

మురుగులో ప్రయాణానికి అవస్థలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన పంచాయతీ పరిధి బ్రహ్మన్నచెరువు నుంచి వేట్లపాలెం వెళ్లే రోడ్డుపై నెలల తరబడి మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వస్తోంది. దానిని భరించలేకున్నామని స్థానికులు, ఇటుగా వెళ్లేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపక్కన ఉన్న పంచాయతీ చెరువు ఆక్రమణకు గురికావడంతో చెరువులో నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. సీసీ రోడ్డు పల్లపు ప్రాంతంలో ఉండటంతో పాటు కాలువల సౌకర్యం లేదు. దీంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. వర్షం వేళ మరింత ఇక్కట్లు పడుతున్నామంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రోడ్డుపైకి చేరిన మురుగు

ఎక్కడి చెత్త అక్కడే

అమలాపురం పట్టణంలోని మున్సిపల్ సర్క్యులర్ బజార్ ప్రాంతాలలో చెత్త, మురుగు తొలగించడం లేదు. బజార్ ఎదురుగా, పక్కన చెత్త, మురుగు పేరుకుపోయాయి. ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బుధవారం కురిసిన వర్షానికి మురుగు ముందుకు కదలక రహదారిపై ప్రవహిస్తోంది. ఈ విషయాన్ని సచివాలయ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే శుభ్రం చేయిస్తానని తెలిపారు.

-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం





అమలాపురంలోని మున్సిపల్ సర్క్యులర్ బజార్ ఎదురుగా నిలిచిన మురుగు

మండపేట
•మండపేట •రామచంద్రపురం

యువజనోత్సవాల్లో 3 ప్రథమ బహుమతులు

రామచంద్రపురం: అమలాపురంలో సెట్రాజ్ కాకినాడ నిర్వహించిన పోటీల్లో రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మూడు విభాగాల్లో ప్రథమ స్థానం సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజలు తెలిపారు. తమ విద్యార్థులకు లైవ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌తో ప్రదర్శించిన గ్రూప్ ఫోక్ డాన్స్, గ్రూప్ ఫోక్ సాంగ్, సోలో ఫోక్ సాంగ్‌లకు మూడింటికి ప్రథమస్థానాలు వచ్చాయన్నారు. విద్యార్థులను ఈవిధంగా ప్రోత్సహించిన తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎన్.సుజాతను వారు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు


వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభకు పదును

మండపేట: మండపేట భాష్యం పాఠశాలలో శనివారం ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీల్లో 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. 'ఇంటర్నెట్ వినియోగంతో లాభనష్టాలు- విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టారు. ఈ పోటీలో పాల్గొన్న 10వ తరగతి విద్యార్థిని జి.నాగవీరలక్ష్మి మొదటి, 9వ తరగతి విద్యార్థిని ఎన్.స్రవంతి ద్వితీయ, 8వ తరగతి విద్యార్థిని కె.సాధిక తృతీయ బహుమతి సాధించారు. వీరికి ఈనాడు సమకూర్చిన ప్రోత్సాహక బహుమతులు, ప్రశంశా పత్రాలను జోనల్ ఇన్‌ఛార్జి జెవి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మాదిరెడ్డి పెరుమాళ్లు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు రాజబాబు, భాగ్యవతి, శారదామహాలక్ష్మి, సౌజన్య వ్యవహరించారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జోనల్ ఇన్‌ఛార్జి, ప్రిన్సిపల్

21న కాకినాడలో సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

రామచంద్రపురం: తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ నెల 21న కాకినాడ డీసీసీబీ కార్యాలయం ఎదుట సహకార సంఘాల ఉద్యోగులంతా ధర్నా చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పెంకే సత్యనారాయణ తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సహకార సంఘాల ఉద్యోగులంతా పాల్గొనాలని సంఘాలకు సోమవారం తాళాలు వేసి ప్రతీ ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లాల నాయకత్వం తీర్మానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జీవో నెం.36, జీవో నెం. 90 ప్రకారం వేతనాలను ఇతర సదుపాయాలను వెంటనే అమలు చేయాలని, 1-04-2016 నుంచి మోనటరీ బెనిఫిట్స్ చెల్లించాలని, పదవీ విరమణ సదుపాయాలు, గ్రాట్యుటీ చట్ట ప్రకారం అమలు పరచాలన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా చేస్తున్నట్లు ఆయన వివరించారు.

పల్లె ప్రగతికి కూటమి అడుగులు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన పల్లెలకు మహర్దశ పడుతోంది. ప్రభుత్వం వారం రోజుల పాటు పల్లె పండగ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈనెల 14న ప్రారంభమయిన ఈ కార్యక్రమం 20 వరకు కొనసాగనుంది. పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు శ్రీకారం చుట్టారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పెద్దఎత్తున సిమెంట్ రహదారులు, కాలువలు, నల్లకంకర రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. మండపేట నియోజకవర్గం పరిధిలో పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే పనులకు శంకుస్థాపనలు జోరుగా సాగుతున్నాయి.

పనులు ఇలా..

మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల పరిధిలోని 48 గ్రామాల్లో పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత ఐదేళ్లపాటు అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను గుర్తించారు. మండపేట నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చొరవ తీసుకున్నారు. దీనికి సంబంధించి మూడు మండలాల పరిధిలో 146 పనులకు రూ. 6.57 కోట్లు కేటాయించారు. వీటితో గ్రామాల్లోని వివిధ పనులు చేపట్టనున్నారు. మండపేట నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకంలో కోట్ల, 15వార్షిక సంఘ నిధులు రూ.6.57 కోట్లతో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పనకు శ్రీకారం చుట్టారు.


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నియోజకవర్గంలో పనుల వివరాలు

మండలం	పనులు	నిధులు కోట్లలో
మండపేట	58	2.50
కపిలేశ్వరపురం	39	1.77
రాయవరం	49	2.30

వేగంగా చేసేలా కార్యాచరణ ప్రారంభించాం..

గ్రామాల్లో పల్లె పండగ పేరుతో చేపట్టే అన్ని పనులను శరవేగంగా చేసేలా కార్యాచరణ ప్రారంభించాం. శంకుస్థాపనలు పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తాం. నాణ్యత ప్రమాణాలతో పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నాం.

- రామనారాయణ, డీఈఈ, పంచాయతీ రాజ్, మండపేట

సమాచార హక్కుచట్టంపై అవగాహన

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలంలో రైతులకు, వ్యవసాయ, హార్టికల్చర్ సహాయకులకు సమాచార హక్కుచట్టం 2005పై ద్రాక్షారామ రైతు సేవాకేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఎన్.సత్యప్రసాద్ ఈ చట్టం ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించి దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏడీఏ ఏవీఎస్ రంగారావు మాట్లాడుతూ పంటలపై వచ్చే పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. డీఆర్‌సీ ఏవో మనోహర్ మాట్లాడుతూ రోజుకు ఒకసారి పురుగులు, తెగుళ్లు సీఎల్ఎస్ యాప్‌నందు నమోదు చేయాలని సూచించారు. ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏవో సత్యప్రసాద్


టేకి ఖన్నవది కాలువ రేవు వద్ద పూజలు చేస్తున్న మహిళలు


ద్రాక్షారామ గణపతినగరం కాలువ వద్ద గౌరీ పూజ..

సంప్రదాయంగా అట్ల తద్ది పూజలు

అంగర, రామచంద్రపురం, ద్రాక్షారామ, మండపేట, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలంలోని గ్రామాల్లో శనివారం అట్లతద్ది పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక మహిళలు సమీప కాలువ రేవులు, చెరువుల వద్దకు వెళ్లి గౌరీ దేవికి పూజలు జరిపారు. ముత్తైదువులకు వాయనాలు ఇచ్చి, ఆశీర్వచనాలు అందుకున్నారు. ✦ రామచంద్రపురం పట్టణంలో మహిళలు అట్లతద్ది పూజలు ఘనంగా నిర్వహించారు. చుక్క వచ్చిన తర్వాతనే వ్రత ముగింపు పలికి ఉపవాస దీక్షను విరమింపజేశారు. పట్టణ కొత్తూరు రోడ్డు కనకదుర్గమ్మ ఆలయం ఎదుట, ముచ్చుమిల్లి, వెల్ల వంతెన వద్దగల కాలువల్లో మహిళలు పూజలు చేశారు. ✦ అట్లతద్దె పురస్కరించుకుని మండపేటలో తెల్లవారు జామున యువతులు చెట్లకు తాడుకట్టి ఊయల ఊగి పాటలు పాడుతూ సందడి చేశారు.


రామచంద్రపురం సూర్యానగర్‌లో వాయినాలను ఇస్తున్న నవ వధువు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 గం. నుంచి ఉ.11 గంట వరకు

మండపేట: 80085 74183, రామచంద్రపురం: 80085 74191

కాలువలు శుభ్రం చేయాలి

సమస్య: పట్టణంలో చిన్నచిన్న మురుగు కాలువలు శుభ్రం చేయాలి. ఏ వార్డులో చూసినా వారంలో ఒక్కసారైనా కాలువలను శుభ్రం చేయట్లేదు. ముఖ్యంగా సూర్యానగర్‌లో కాలువలను శుభ్రం చేయట్లేదు.

- ఈశ్వర ప్రసాద్, రామచంద్రపురం

సమాధానం: పట్టణంలో ఆయా వార్డుల్లో చిన్న మురుగు కాలువలను శుభ్రం చేసేలా చర్యలు చేపడతాం. సూర్యానగర్‌లో కాలువలను వెంటనే శుభ్రంచేసేలా చర్యలు తీసుకుంటాం.

- డేవిడ్‌రాజు, శానిటరీ తనిఖీదారు

రహదారి చెంతనే దుర్వాసన

సమస్య: జెడ్.మేడపాడు పంచాయతీ పరిధి రైల్వే గేటు దగ్గర రహదారి పక్కన చెత్త పోస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోంది.

- పి.నాగన్న, జెడ్.మేడపాడు

సమాధానం: వ్యర్థాలను తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- వి.అమర్‌నాథ్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి, జెడ్.మేడపాడు

- న్యూస్‌టుడే, రామచంద్రపురం, మండపేట గ్రామీణం

సీసీ రహదారులకు శంకుస్థాపనలు

ద్రాక్షారామ: పల్లె పండగ పేరుతో ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం రామచంద్రపురం మండలం హసనబాద, ఉండూరు, భీమక్రోసుపాలెం, కందులపాలెం గ్రామాల్లో సీసీ రహదారులకు శంకుస్థాపనలు చేశారు. ముఖ్యఅతిథిగా మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్య హాజరై కొబ్బరికాయ కొట్టారు. హసనబాద గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు యన్నం దేవి, మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉండూరులో సర్పంచి దిగురుపాటి రామలక్ష్మి హాజరయ్యారు.


హసనబాదలో పాల్గొన్న కూటమి నాయకులు

పామర్రు: కె.గంగవరం మండలం శేరిలంక, శివల గ్రామాల్లో శనివారం పల్లెపండుగ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. శివలలో రూ.3 లక్షలతో నిర్మించే రెండు సీసీ రోడ్లకు, శేరిలంకలో రూ.2 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు కూటమి నాయకులు భూమి పూజ చేశారు. వాసంశెట్టి చినబాబు, సందీప్ సత్యరుష్, శివలలో నిడదవోలు సుబ్రహ్మణ్యం, బలుసు శివప్రసాద్, సర్పంచి అనుసూరి సాయిబాబు పాల్గొన్నారు.


శివలలో పల్లెపండుగలో కూటమి నాయకులు

పాఠశాలకు ఒక్కరూ రాలేదు..!

అంగర, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తామని కాలయాపన చేసి చివరకు అస్తవ్యస్తంగా మార్చింది. 3,4,5 తరగతుల విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో ప్రభుత్వ బడులు ప్రాభవం కోల్పోతున్నాయి. చిన్నారుల తల్లిదండ్రులు వీటిపై ఆసక్తి చూపడం లేదు. ఎక్కువ మంది ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. కపిలేశ్వరపురం మండలం నిడసనమెట్ట మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం నలుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. వారందరూ శనివారం పాఠశాలకు రాకపోవడంతో ఉపాధ్యాయుడు ఒక్కరే మిగిలారు. ఆయన మాత్రం పిల్లలు వస్తారనే ఆశతో సాయంత్రం వరకు అక్కడే ఉండి చివరకు ఇంటికి వెళ్లిపోయారు.


నిడసనమెట్టలో విద్యార్థులు రాకపోవడంతో ఖాళీగా తరగతి గది

గ్రామాల్లో రెవెన్యూ సభలు

అంగర: గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పి.చిన్నారావు అన్నారు. కపిలేశ్వరపురం మండలం కాలేరులో సర్పంచ్ దాయం కావేరి అధ్యక్షతన సమావేశం జరిగింది. నవంబరు 5 వరకు భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని చెప్పారు. ఎంపీటీసీ సభ్యురాలు టి.మంజు, ఆర్ఐ వై.శ్రీనివాసచౌదరి పాల్గొన్నారు. ● కపిలేశ్వరపురం మండలంలోని నాగులచెరువు, వాకతిప్ప గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. వాకతిప్పలో రూ.60 లక్షల అంచనాతో 53 పనులు, నాగులచెరువులో రూ. 32 లక్షల అంచనాతో 40 పనులు గుర్తించినట్లు ఏపీవో రవి తెలిపారు. సర్పంచ్ నాగ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశులు పాల్గొన్నారు.


లొల్ల గ్రామంలో పాల్గొన్న రెవెన్యూ అధికారులు

రీ సర్వే సమస్యలు పరిష్కరిస్తాం..

రాయవరం, పామర్రు: రాయవరం మండలం లొల్ల గ్రామంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో 21 మంది అడంగల్ సరి చేయాలంటూ దరఖాస్తు చేసుకోగా ఒకరు సబ్‌డివిజన్ చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దారు ఐపి శెట్టి తెలిపారు. వీఆర్వోలు డి మాధవి, రిమ్మలపూడి సత్తిబాబు, సుబ్బారావు చౌదరి ,రెవెన్యూ, పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ● కె.గంగవరం మండలం విలాసగంగవరంలో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ బండి మృత్యుంజయరావు మాట్లాడారు. భూములు ఎక్కువ, తక్కువలు కావడం, సరిహద్దుల్లో వివాదస్పద నిర్ణయాలుండడం లాంటివన్నీ కూడా దరఖాస్తుల్లో పేర్కొనాలన్నారు. ఎంపీపీ పంపన నాగమణి, ఉపాధ్యక్షుడు దూడల నాగేశ్వరరావు, సర్పంచి చింతపల్లి లక్ష్మి, పలువురు గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ చిన్నారావు

ఏజీపీగా పద్మ కమలకుమారి



రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా రామచంద్రపురం సీనియర్ మహిళా న్యాయవాది లకాని పద్మకమలకుమారి నియమితులయ్యారు. ఈమేరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ నుంచి శనివారం ఆమె ఉత్తర్వులందుకున్నారు. గతంలో 2012లో ఏజీపీగా ఆమె సేవలందించారు. బార్ అసోసియేషన్ సభ్యురాలుగా, టెలికం అడ్వైజరీ మెంబర్ గాను, రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిలర్‌గా, కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యా ట్రస్టు సభ్యురాలుగా పలు పదవుల్లో ఆమె ప్రజలకు సేవలందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజీపీగా అవకాశాన్ని తనకు అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఒరిగిపోతున్న వరిచేలు

అంగర: ఇటీవల కొంత కాలంగా కురుస్తున్న వర్షాలకు వరిచేలు నేలకొరుగుతున్నాయి. కపిలేశ్వరపురం మండలంలోని అంగర, కాలేరు, వాకతిప్ప, టేకి, మాచర, కోరుమిల్లి, అచ్యుతాపురం తదితర గ్రామాల్లో వరిచేలు ఈనిక దశలో ఉన్నాయి. ఈ దశలో పొలాలు నేలకొరిగితే దిగుబడిపై ప్రభావం ఉంటుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి రెండు నుంచి మూడు బస్తాల దిగుబడి తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. అధిక శాతం మంది రైతులు వెద సాగు చేపట్టడం వల్ల వరి కాండం మొదళ్లు బలహీనంగా మారుతున్నాయని, తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి రమేష్‌కుమార్ సూచించారు.


టేకిలో వర్షాలకు ఒరిగిపోయిన వరిచేను

27న రామచంద్రపురంలో బ్యాడ్మింటన్ పోటీలు

పెద్దాపురం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల క్రీడాకారుల ఎంపిక ఈ నెల 27న రామచంద్రపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు ముప్పన వీరభద్రస్వామి, కార్యదర్శి వి.సీతాపతిరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి కళాశాల మైదానానికి క్రీడాకారులు హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు నవంబరు 8, 9, 10 తేదీల్లో కర్నూలు జిల్లా నంద్యాలలో జరుగు 9వ ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు విధిగా డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. ఇతర వివరాలకు 94914 26280 నంబరుకు సంప్రదించాలన్నారు.

చెట్టుపై నుంచి పడి యువకుడి మృతి

కరప: కొబ్బరికాయలను దింపేందుకు చెట్టు ఎక్కిన వ్యక్తి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందినట్లు ఎస్సై టి.సునీత తెలిపారు. డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం కాపవరానికి చెందిన పిల్లి శ్రీను గణేష్(35) కొబ్బరికాయల దింపే కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శనివారం కరప మండలం వడ్డిపాలెంలోని కొబ్బరికాయలు దింపేందుకు వచ్చి చెట్టు ఎక్కారు. పైనుంచి గణేష్ ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలై అపస్మారకస్థితికి చేరుకున్నారు. స్థానిక రైతులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై మృతుడి భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మానవతా ఆశ్రమం వార్షికోత్సవం

రాయవరం: మానవతా ఆశ్రమం 33వ వార్షికోత్సవం రాయవరం మండలం లొల్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు 'వ్యక్తిత్వం అంటే ఏమిటి- నీవు నీ వ్యక్తిత్వాన్ని ఎలా నిర్మించుకోవాలనుకుంటున్నావు' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం 55 మంది యోగా సాధకులతో 108 సూర్యనమస్కారాల పోటీలు నిర్వహించారు.


యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

రహదారిని కమ్మేసిన పొదలు

ద్రాక్షారామ నుంచి కాకినాడ వెళ్లే రహదారిలో తోటపేట దాటిన దగ్గర నుంచి హసనబాద వరకు రహదారికి ఇరువైపులా పొదలు పెరిగిపోయి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. మలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ రహదారి విశాలంగా ఉన్నా ఇరువైపులా దాదాపు పదిమీటర్లు వరకు పొదలు పెరిగిపోవడంతో దారి ఇరుకుగా తయారై ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించడానికి వీలు ఉండట్లేదని గగ్గోలు పెడుతున్నారు. దీనిపై ర.భ.శాఖ డీఈ సూర్యనారాయణను వివరణ కోరగా తుప్పల తొలగింపునకు ప్రతిపాదనలు పంపించామని నిధులు విడుదలయ్యాక చర్యలు చేపడతామన్నారు.

- న్యూస్‌టుడే, ద్రాక్షారామ


కాకినాడ-ద్రాక్షారామ రహదారిలో రోడ్డు పక్కన పెరిగిపోయిన పొదలు

గ్రామసభలో ఉపాధి పనుల గుర్తింపు

పామర్రు, మండపేట గ్రామీణం: కె.గంగవరం మండలం పాణింగిపల్లిలో ఉపాధి పథకంలో చేయతలపెట్టిన పనులను గ్రామసభ గుర్తించింది. సర్పంచి చీకట్ల సునీత అధ్యక్షతన జరిగిన ఈ సభలో కార్యదర్శి సీతారామయ్య, పలువురు గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. సుమారు 18లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయాలని సభలో తీర్మానించారు. ● మారేడుబాకలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు తహసీల్దారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ జరిగింది. ఆర్.ఐ వాసంతి, సర్వేయరు తోట కొండలరావు పాల్గొన్నారు.

దివ్యాంగుల వివాహం

మండపేట: దివ్యాంగ యువతీ యువకుడి వర్గాలు వేరైనా వారి మనసులు కలిసి పెద్దల సమక్షంలో ఒకటయ్యారు. ఈ సంఘటన మండపేటలో శనివారం చోటు చేసుకుంది. కె.గంగవరం మండలం పాణింగిపల్లి గ్రామానికి చెందిన లంక మంగమ్మ, కపిలేశ్వరపురం మండలం వడ్లమూరు గ్రామానికి చెందిన వేములపూడి ప్రసాద్ వీరిద్దరు రెండు వర్గాలకు చెందినవారు. వైద్య పరీక్షలకోసం వేరువేరుగా అమలాపురం వెళ్లి అక్కడ కలుసుకుని ఒకరికొకరు ఇష్టపడ్డారు. తొలుత అమ్మాయి తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వచ్చినప్పటికీ పెద్దల జోక్యంతో సమసిపోయింది. వీరిరువురు సంఘంకాలనీ చర్చిలో పెద్దల సమక్షంలో వివాహ బంధంతో ఒకటయ్యారు. ఎంఆర్పీఎస్ నాయకుడు దూలి జయరాజు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు షేక్ నబి అభినందించారు.

మండపేటలో కబడ్డీ క్రీడాకారుల ఎంపికలు

మండపేట: మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో అంతర్ కళాశాలల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభించారు. కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మారేడుబాక సర్పంచ్ ఎం.గోవిందరాజు ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ టికేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండపేట డిగ్రీకళాశాల చరిత్రలోనే అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించడం ఇదే ప్రథమమన్నారు. విశ్వవిద్యాలయం పరిధిలో గల 16 అంతర్ కళాశాలలకు చెందిన సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. తొలిరోజు 16 టీంలతో 8 మ్యాచ్‌లు నిర్వహించగా 8 కళాశాలలకు చెందిన టీంలు విజయం సాధించాయి. వీరిలో మండపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల, గోపన్నపాలెం డిగ్రీకళాశాల, జంగారెడ్డి గూడెం, రాజమహేంద్రవరం, తణుకు, రావులపాలెం, కాకినాడ ఐడియల్ కళాశాల, కాకినాడ పీఆర్ కళాశాల టీంలు విజయం సాధించారు. రెండవ రోజు ఆదివారం వీరు తలపడతారు. అనంతరం అన్ని టీంల నుంచి నైపుణ్యం కనబరచిన 12 మందిని నన్నయ యూనివర్సిటీ తరపున సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తారు. వీరంతా ఈనెల 30వ తేదీన చెన్నై ఎస్ఆర్ఎం కళాశాల నిర్వహించే సౌత్‌జోన్ అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలో పాల్గొంటారని ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి ఎన్.వీరాంజనేయులు తెలిపారు. సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ బీవీ నరసింహరాజు, ఎంవీవీఎస్ఎన్ మూర్తి, కె.ప్రభాకరరావు, అధ్యాపకులు కెవిఎస్ఆర్ దిలీప్, చంటి.రాజేష్, వివిధ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.



గెలుపొందిన బృందంతో ఛైర్‌పర్సన్, ప్రిన్సిపల్, కమిటీ సభ్యులు

రతన్ టాటా మృతి కార్మికులకు తీరని లోటు

రామచంద్రపురం: రతన్ టాటా మరణం దేశంలో రవాణా కార్మికులకు తీరని లోటని రామచంద్రపురం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గన్నమని చక్రవర్తి, తోరం శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు శనివారం టాటా చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అధ్యక్షులు గన్నమని మాట్లాడుతూ ఆయన జీవితం ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.


నివాళులర్పిస్తున్న రామచంద్రపురం లారీ ఓనర్స్ సంఘం